302820

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ప్రజాసంఘ మాసపత్రిక
భారతి
చదవండి

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 54, సంచిక 227

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	పోస్టుద్వారా రు. పై.	విజంటుద్వారా రు. పై.
1 సంవత్సరము	51 00	44 00
6 నెలలు	25 50	22 00
3 నెలలు	12 75	11 00
1 నెల	4-25	3-75

మేనేజర్, ఆంధ్రపత్రిక

విజయవాడ, సోమవారం 20-11-1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 12 పైసలు

డాలర్ తో బ్రిటిష్ పౌను మారకం విలువ 14.3 శాతం తగ్గింపు

ఆర్థిక దుస్థితిని గడిచిగట్టెక్కించుకు విల్సన్ ప్రభుత్వం చర్య

బ్యాంక్ రేటు 8% కు పెంపు: రక్షణ ఖర్చులో కోత: దాదాపు 50 కోట్ల పౌన్లమేరకు పొదుపు

140 కోట్ల డాలర్ల అప్పుకోరుతూ అంతర్జాతీయ ద్రవ్యనిధికి దరఖాస్తు

లండన్, నవంబరు 19 : పౌను స్టెర్లింగ్ మారకపు విలువను బ్రిటన్ 14.3 శాతం తగ్గించినట్లు గతరాత్రి ప్రకటించింది.

1949 నుంచి 2.80 అమెరికా డాలర్లతో సమానంగా ఉన్న స్టెర్లింగు విలువ ఇప్పుడు 2.40 డాలర్లు కాగలదని బ్రిటిష్ ఆర్థిక మంత్రి ప్రకటించారు.

బ్యాంకు రేటును—బుణాలు ఇచ్చే రేటును—ఆరున్నర శాతంనుంచి ఎనిమిది శాతానికి తక్షణమే పెంచినట్లుకూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

డ్యూతిన్న బ్రిటన్ ఆర్థిక పరిస్థితిని మెరుగుచేయడానికి తీసుకోదలిచిన ఇతర తీవ్ర చర్యలనుకూడా ప్రకటించారు. వీటిలో బుణాల సంఖ్యలను కూడా ప్రకటించారు. వీటిలో బుణాలు కూడా ఈ ప్రకటనలో తెలిపారు.

వీటిని, అంతర్జాతీయ ద్రవ్య నిధికి పెట్టిన దరఖాస్తును ఆమోదించడం జరిగితే బ్రిటన్‌కు సుమారు 300 కోట్ల డాలర్లు మేరకు కొత్త వనరులు లభిస్తాయి.

కంపెనీల లాభాలపై పన్నును 42 వ్వర శాతానికి హెచ్చిస్తారు.

బ్రిటన్‌లో నాయిదాల పద్ధతిపై కార్ల అమ్మకానికి సంబంధించిన నిబంధనలను బాగా కట్టుదిట్టం చేశారు. ఇందుకు డిపాజిట్లు హెచ్చించారు. నాయిదాల కాలాన్ని తగ్గించారు.

బ్రిటన్‌లోని బ్యాంకులు, స్టాక్ ఎక్స్ఛేంజీల సస్పెంషన్ సోమవారమునాడు మూసివేస్తారు.

ఇరవై ఏళ్లలో స్టెర్లింగ్ విలువను తగ్గించడం ఇదే మొదటిసారి. 1949 లో అప్పటి అట్లీ ప్రభుత్వం స్టెర్లింగ్ విలువను తగ్గించింది. అప్పటినుంచి ఒక స్టెర్లింగ్ 2.80 అమెరికా డాలర్లకు సమానంగా ఉంది. ఇప్పుడీ తగ్గింపువల్ల స్టెర్లింగ్ విలువ 2.40 అమెరికా డాలర్లు అవుతుంది.

స్టెర్లింగ్ భవిష్యత్తుపై ఇంతవరకు గల అనిశ్చిత పరిస్థితి ఈ ప్రకటనతో అంతమైంది.

పొదుపు చర్యలు

దేశంలో ఇటీవలే అమలులో పుట్టిన పొదుపు చర్యలతోపాటు మరికొన్ని కొత్త ప్రధాన పొదుపు కార్యక్రమాన్నికూడా ఇప్పుడు ప్రభుత్వం ప్రకటించింది.

1. బ్యాంకు రేటు—బుణాలు ఇచ్చే రేటు, 6వ్వర శాతంనుంచి 8 శాతానికి పెంచారు. మొదటి ప్రపంచయుద్ధం ప్రారంభమైనప్పుడు 1914లో బ్రిటన్ బ్యాంకు రేటును 10 శాతంగా నిర్ణయించింది. ఆ తర్వాత ఎప్పుడూ బ్రిటన్‌లో ఈ రేటు 8 శాతంలేదు.

2. రక్షణ ఖర్చులు వచ్చే ఏడు పదికోట్ల స్టెర్లింగులకుపైగా తగ్గిస్తారు.

3. జాతీయం చేసిన పరిశ్రమలపై ఖర్చులు సహా వివిధ పెట్టుబడి ఖర్చులను పదికోట్ల స్టెర్లింగుల మేరకు తగ్గిస్తారు.

4. ఉత్పత్తిదారులకు ఇస్తున్న ఎగుమతి రిబేటును ఇక ఇవ్వడం ఆనవసరమని భావించినందువల్ల దానిని రద్దు చేయడంద్వారా ప్రభుత్వం మరో పదికోట్ల స్టెర్లింగులను ఆదా చేస్తుంది.

5. ఇటీవల ప్రతిపాదించిన పేరోల్ టాక్స్

(మిగతా 6 వ పేజీలో)



రూపాయి విలువ తగ్గింపు జరుగదు

ఢిల్లీ అధికారుల స్పష్టీకరణ: వ్యాపారానికిదెబ్బలేదనిహామీ

న్యూఢిల్లీ, నవంబరు 19 : బ్రిటన్ తన పౌను మారకం విలువను 14.3 శాతం మేరకు తగ్గించడాన్ని పురస్కరించుకుని, రూపాయి మారకం విలువను మార్చాలనే సంకల్పం భారత ప్రభుత్వానికి లేదని అధికార రీత్యా తెలియచెప్పింది.

బ్రిటిష్ పౌను మారకం విలువ తగ్గింపు వల్ల భారత్‌పై చెప్పుకోదగ్గంత ప్రభావం ఉండదన్నదిమొట్టమొదటిగా వినవచ్చినవ్యాఖ్య. అయితే స్టెర్లింగ్ ప్రాంతంలోని ఇతర దేశాల వైఖరిని గ్రహించి సింహళం, పాకిస్తానీయంటి భారత్ ఇరుగుపొరుగుదేశాల అభిప్రాయాలను జాగ్రత్తగా గమనిస్తున్నారు.

పౌను స్టెర్లింగు మారకం విలువ తగ్గింపు ఇక్కడ అంతగా ఆశ్చర్యం కలిగించలేదు.

కొంత కాలంగా పౌను విపరీతమైన వత్తిడికి లోనవుతున్నది. లేబర్‌పార్టీ ప్రభుత్వం, వేతనాలు, ధరలు, లాభాలు స్వచ్ఛందమైనవంటి పెక్కు చర్యలు తీసుకున్నప్పటికీ, ఎప్పుడో ఒకప్పుడు పౌను మారకం విలువ తగ్గిస్తారన్న అనుమానాలు కలుగుతూనే ఉంది.

పౌను మారకం విలువ తగ్గింపువల్ల భారత్‌కు కొన్ని లాభాలు, కొన్ని నష్టాలుకూడా సంభవిస్తాయని పీటీఐ. ప్రత్యేక విలేఖరి (శ్రీ టి.ఎన్. నీలకంఠన్) వ్రాశాడు. సాంప్రదాయకంగా బ్రిటన్ నీకు ఎగుమతిచేసే నూలువస్త్రాలు, తేయాకు, జనపనారవంటివన్నవుల్లో ఎగుమతిఇప్పటిస్థాయిలోనే కొనసాగితే, ప్రయోజనంగా కలుగుతుంది. భారత్ ఇందుమూలంగా స్టెర్లింగ్ ప్రాంతంలో సంపాదించే అదనపు పౌనులను వినియోగించుకోవచ్చు.

ఇతర ఎగుమతులకు సంబంధించినంత వరకు, దిగుమతులను పరిమితం చేయడమే బ్రిటన్‌లక్ష్యం కాబట్టి, వీటి డిమాండ్ తగ్గవచ్చు. పరదేశ సదూపాయాలపై లంకల్లు విధించడం, బ్యాంకు రేటు పెంచడంవంటి చర్యలనుకూడా బ్రిటన్ ప్రకటించింది. దీనివల్ల బ్రిటిష్ దిగుమతిదారునకు సరుకు నిల్వచేసుకొనే రాహితు దెబ్బతినవచ్చు. తత్ఫలితంగా భారత్‌నుంచి బ్రిటన్ చేసుకునే దిగుమతి అంత నిలకడగాను, క్రమబద్ధంగాను జరగకపోవచ్చు. వీటివల్ల బ్రిటన్‌కు భారత్ చేసే

(మిగతా 2 వ పేజీలో)

బెంగాల్ అభ్యర్థన

రాష్ట్రపతి తిరస్కృతి

న్యూఢిల్లీ, నవంబర్ 19. గవర్నర్ విచక్షణాధికారాల గురించి సుప్రీం కోర్టు అభిప్రాయాన్ని తెలుసుకోవలంటూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని రాష్ట్రపతి తిరస్కరించారని నేడిక్కడ తెలియవచ్చింది.

ఈ మేరకు రేపు రాష్ట్రపతి తిరస్కృతిని ప్రత్యుత్తరాన్ని పంపుతారు.

4 వ కాలం తెరువాయి

అద్దంకి శ్రీరామమూర్తికి నాటక కళాప్రపూర్ణ బిరుదును కాశ్మీర్ శాలువను ఇచ్చి సత్కరించారు.

శ్రీ రామమూర్తి అధ్యక్షోపన్యాసాన్ని నాటక అకాడెమీ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. వి. సుబ్బారావు చదివారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుని సూచన

పశ్చిమగోదావరి జిల్లాపరిషత్ అధ్యక్షులు

(మిగతా 6 వ పేజీలో)

గవర్నర్ తో అజయ్ ముఖర్జీ సమాలోచన

శాసనసభ సమావేశంపై ఒకటి రెండు రోజులలో ధర్మవీర దృక్పథం వివరణ

కలకత్తా, నవంబర్ 19 : పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ, ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసులు నేటి సాయంత్రం ఒంటి గంటకు రాష్ట్ర గవర్నర్ శ్రీ ధర్మవీరను కలుసుకుని 25 నిముషాలు సమాలోచనలు జరిపారు.

రాష్ట్ర శాసనసభను డిసెంబరు 18వ తేదీన సమావేశపరచాలని ముఖ్యమంత్రి రెండు రోజుల క్రితం గవర్నరుకు వ్రాసిన లేఖపై చర్చలు జరిగాయి. ఆ లేఖపై గవర్నరు అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి తెలుసుకొనగోరారు.

ఒకటి, రెండు రోజులలో తమ అభిప్రాయాలను తెలియపరచగలమని గవర్నర్ వారికి చెప్పారు. లేఖపై గవర్నరు అభిప్రాయాలను తాము తెలుసుకోగోరామని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పత్రికావిలేఖరులకు చెప్పారు. లోగడనే ఆయనకు వ్రాశామని రాష్ట్రపతికి పంపిన లేఖ నకలునుకూడా శ్రీ ధర్మవీరకు పంపడం జరిగిందని వారు చెప్పారు.

తమంతతామే గవర్నరును కలుసుకొన గోరామని శ్రీ జ్యోతిబాసు చెప్పారు. సమావేశంలో మరే విషయం చర్చించలేదన్నారు. మంత్రివర్గం రద్దుచేసే సూచన ఏదైనా గవర్నర్ చేయడం జరిగిందా అని ప్రశ్నించగా ఏమీలేదని శ్రీ బాసు అన్నారు.

రాజభవన్ ముందు గుమికూడిన కొద్ది పాటి జనసమూహం సమావేశానంతరం ముఖ్యమంత్రి కారును చుట్టుముట్టి ఏమైందని ప్రశ్నించారు. సంప్రతింపుల సారాంశాన్ని స్థూలంగా వివరించి ముఖ్యమంత్రి వెళ్లిపోయారు.

ముఖ్యమంత్రి లేఖపై తన అభిప్రాయాలు వెంటనే వెల్లడించగల స్థితిలో లేనని గవర్నర్ చెప్పినట్లు శ్రీ ముఖర్జీ పేర్కొన్నారు.

తమ భవిష్యత్కార్యక్రమంపై కేంద్రం ఉత్తర్వులకోసం గవర్నరు నిరీక్షిస్తున్నట్లుగా రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

ప్రధాని 50 వ జన్మదినోత్సవం

శ్రీమతి గాంధికి రాష్ట్రపతి ప్రభృతుల శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, నవంబరు 19: ప్రస్తుత భారత ప్రధాన మంత్రి అయిన శ్రీమతి జవహర్‌లాల్ నెహ్రూ కుమార్తె శ్రీమతి ఇందిరాప్రియదర్శిని గాంధికి నేడు 50 సం॥ల నిండాయి. ఆమెకు మొట్టమొదటి జన్మదిన శుభాకాంక్షలు రాష్ట్రపతి జాకిర్‌హుస్సేన్ అంద జేశారు.

ఆమె తమకు శుభాభినందనలు అందజేయ వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు చెప్పుతూ, విలేఖరులతో తాము అయినంత "పుసలిదాన్ని అయ్యానని పట్టం లేదు" అని తమ ఉత్సాహాన్ని ప్రకటించారు.

నేటి ఉదయం శ్రీమతి ఇందిరాగాంధి నివాసమైన సఫ్దర్‌జంగ్‌కు డా॥ జాకిర్‌హుస్సేన్ వెళ్ళి ఆమెకు గులాబీల పుష్పగుచ్ఛమిచ్చి అభినందించారు.

ఉపరాష్ట్రపతి గిరి, ఉపప్రధాని మొరార్జీ దేశాయ్, కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్, యితర మంత్రులు, ఎం. పీలు ఆమెకు శుభాకాంక్షలు స్వయంగావచ్చి అందజేశారు. రష్యన్ రాయబారి ఆమెకు శుభాకాంక్షలు అందించారు.

అటుతర్వాత తీన్‌మూర్తి భవనంవద్ద మంత్రులు, రాజకీయ వేత్తలు, అధికార, అనధికార ప్రముఖులు ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు అందించారు.

నీలం అంచుతెల్లనిచీర కట్టుకొని అమితోత్సాహంగా ఆమె మిత్రుల మధ్య తిరుగుతూ కృతజ్ఞతలు తెలిపారు.

డెన్మార్క్, ఐర్లండ్ ఇజ్రేల్ కరెన్సీలవిలువలుకూడా తగ్గింపు

ఐరోపా సమితి విపణి రాజ్యాలు సహా పెక్కు దేశాల విముఖత

లండన్, నవంబరు 19: పౌను స్టెర్లింగు మారకంవిలువను తగ్గిస్తూ బ్రిటన్ తీసుకున్న నిర్ణయంవల్ల అమెరికా, పశ్చిమ జర్మనీ దేశాలు సుముఖతను వ్యక్తం చేశాయి ఐర్లండ్, డెన్మార్క్, ఇజ్రేల్, హాంగ్‌కాంగ్‌లు తమ కరెన్సీల మారకపు విలువలనుకూడా తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి.

సమిష్టి విపణి రాజ్యాలు ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీ, ఇటలీ, బెల్జియం, నెదర్లాండ్స్, లక్సెంబర్గ్—మరో అనేక దేశాలు తమ కరెన్సీ విలువలు యథాతథంగానే ఉంటాయని ప్రకటించాయి.

140 కోట్ల డాలర్ల బుణాన్ని కోరుతూ అంతర్జాతీయ ద్రవ్యనిధికి బ్రిటన్ పెట్టిన దరఖాస్తుపట్లకూడా సుముఖభావం వ్యక్తమైంది.

బ్రిటన్ దరఖాస్తుపై కొద్దిరోజులలో సుముఖమైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ద్రవ్యనిధి డైరెక్టర్ పీటర్ స్పిట్జర్ చెప్పారు.

బ్రిటన్‌పౌను మార్పు తగ్గింపుపై వివిధ దేశాల వ్యాఖ్యానాలు యీ క్రింది విధంగా వున్నాయి:

మార్క్ విలువ తగ్గదు

బాన్: ఈ విలువ తగ్గింపువల్ల పశ్చిమ జర్మనీ ప్రభుత్వం పూర్వం వ్యక్తం చేస్తూ, తమ ఏళ్ళు మార్క్ విలువను తగ్గించేది లేదని స్పష్టం చేసింది. తమ తమ ద్రవ్యాల మారకపు విలువను తగ్గించరాదని పశ్చిమ సమితి విపణిలోని ఇతర రాజ్యాలు కూడా నిర్ణయించాయి.

బెల్జియం: తన ప్రస్తుత క్లిష్ట పరిస్థితి అదుపులోనుండడంలో బ్రిటన్‌కు సమిష్టి విపణి దేశాలుసహాయంచేయాలనని బెల్జియన్ నేషనల్ బ్యాంకు గవర్నర్ హ్యూబర్ట్ చెప్పారు.

హాలండ్: బ్రిటన్ పౌను మారకపు విలువ తగ్గింపుపై స్పందించి ఆర్థిక మంత్రిత్వ సమితి విపణిదేశాల ఆర్థిక మంత్రులు నేటి సాయంత్రం ఇక్కడ సమావేశం అవుతున్నట్లు ఇక్కడ ప్రకటించారు.

హాలండ్, పశ్చిమ జర్మనీ, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్, ఇటలీ, బెల్జియం, గ్రీసు దేశాలు తమ కరెన్సీల మారకపు విలువలు తగ్గించేది లేదని ప్రకటించాయి.

తమ పౌను మారకపు విలువను 14.3 శాతం గతరాత్రి నుంచి తగ్గించినట్లు ఐర్లండ్ ప్రకటించింది. తమ క్రౌన్ విలువను తగ్గించనున్నట్లు డెన్మార్క్ ప్రకటించింది. ఎంత విలువ తగ్గించేది క్రౌన్ పార్లమెంట్‌లో నేడు నిర్ణయం అవుతుంది.

ఇజ్రేల్ కరెన్సీవి తగ్గింపు

జెరూసలెం, నవంబరు 19 : ఇజ్రేల్ తన పౌను విలువను డాలర్‌కు 3 నుంచి మూడు వుర దాకా తగ్గిస్తూ నేడొక ప్రకటన చేసింది. బ్రిటిష్ మారకం విలువ తగ్గింపు దృష్ట్యా ఇజ్రేల్ మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకుంది.

హాంగ్‌కాంగ్, నవంబరు 19 : హాంగ్‌కాంగ్ ప్రభుత్వం కూడా తన డాలర్ విలువ తగ్గించాలని నిశ్చయించింది. ఆర్థిక మంత్రి శ్రీ జె. జె. కాడ్‌వైజ్ ఒక ప్రకటనచేస్తూ, పౌనుకు ప్రస్తుత హాంగ్‌కాంగ్ డాలర్లు 16 అని దీనిని పరిగణించడం కొత్త స్టెర్లింగ్ రేటు ఆధారించుకుంటుందని హాంగ్‌కాంగ్ అన్నారు.

పాకిస్తాన్ పై ప్రభావం

రావల్పిండి: పౌను, మంగళ వారాలు చేతులోని బ్యాంకులన్నిటినీ మూసివేయాలని నిర్ణయించింది ప్రభుత్వం నేడు ఉత్తర్వు జారీచేసింది. బ్రిటన్ పౌను విలువ తగ్గింపుపై అధికార వ్యాఖ్య ఏదీ వెంటనే లభ్యం కాలేదు.

మనలోమాట

రాష్ట్రంలోని ముఖ్య పట్టణాలలో నాటకప్రదర్శనశాలల ఆవశ్యకత

నాటకోత్సవాలను ప్రారంభిస్తూ సిద్ధారెడ్డి సలహా

శ్రీ అద్దంకికి 'నాటక కళాప్రపూర్ణ' బిరుదుప్రదానం

ఏలూరు, నవంబరు 19 : ఆంధ్రప్రదేశ్‌లో కనీసం ముఖ్యమైన పట్టణాలన్నింటిలోను అన్ని హంగులతో కూడిన నాటకశాలలను ఏర్పాటు చేయవలసి ఉన్నదని దానికి ఎంతో వ్యయం కాదని కృషిలోనం వల్ల మాత్రమే ఇది ఇంత వరకు జరగలేదని రాష్ట్ర నీటి సరఫరా శాఖామంత్రి శ్రీ కీలం సిద్ధారెడ్డి నేడిక్కడ ఆంధ్రనాటక కళాపరిషత్ వార్షికోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ సూచించారు.

నేడు ప్రజలకు సంతృప్తికలిగించే నాటకాలు అంతగా కానరావడం లేదని ఆయన పాత్యనంవంటి పాత నాటకాలు చూసిన నాటు పాత నటులు నటనను చూసినవారు ఇప్పటి సాంఘిక నాటకాలు చూసినవారు నేటి నాటకాలలో నటిస్తున్నవారు ఇలిస్తుత్తం లేక సోడనే కాక నటులు పాత నాటకాల పరి రక్షణకట్టేందుకు లేక పోతున్నారన్న అభిప్రాయం కలిగి ఉన్నారని అన్నారు.

సభ్యార్థులు శ్రీ అద్దంకి శ్రీ రామమూర్తి ఆరోగ్యం బాగా లేనందున ఆయన తరపున శ్రీ ఎం. ఆర్. అప్పారావు కార్యక్రమం నిర్వహించారు.

అకాడెమి అధ్యక్షులు శ్రీ పసల సూర్యచంద్రరావు అధ్యక్షత తరపున శ్రీ

(మిగతా 8 వ కాలంలో

సెంట్రల్ రైల్వేలో రెండు రైళ్ళు ఢీ

42 మందికి గాయాలు

బొంబాయి, నవంబర్ 19 : బొంబాయి నాగపూర్ ఎక్స్‌ప్రెస్, పార్సిల్ ఎక్స్‌ప్రెస్‌తో నిన్న రాత్రి బద్లీ రైల్వేస్టేషనువద్ద ఢీకొన్న ఫలితంగా 42 మంది గాయపడినారని, వారిలో ముగ్గురు తీవ్రంగా గాయపడినారని సెంట్రల్ రైల్వే ప్రధాన కార్యాలయానికి సమాచారం చేరింది.

ఈ దుర్ఘటన సందర్భాన—భూసావర్ డివిజన్‌లో జరిగింది. గాయపడినవారిలో 29 మంది ప్రయాణికులు, 13 మంది డ్యూటీలో వున్న రైల్వే సిబ్బంది వున్నారు. ప్రమాదం గాయపడిన వారిలో ఇద్దరు ప్రయాణీకులు, ఒక రైల్వే ఉద్యోగి వున్నారు.

543 డౌన్ పార్సిల్ ఎక్స్‌ప్రెస్ (స్పెషల్) నిన్నరాత్రి 9-15 గంటలకుబద్లీ స్టేషనుకు చేరి ఐదులుచేయ సమయంలో బొంబాయి—నాగపూర్ ఎక్స్‌ప్రెస్ స్టేషనులోకి ప్రవేశించి పార్సిల్ ఎక్స్‌ప్రెస్‌ను ఢీకొట్టింది.

ఎక్స్‌ప్రెస్‌కు చెందిన రెండు బోగీలు, పార్సిల్ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన మూడు బోగీలు దెబ్బతిన్నవి.

బొంబాయి—నాగపూర్ ఎక్స్‌ప్రెస్ మెయిన్ లైన్‌లో వెళ్ళవలసి వుంది. కాని అది లూప్ లైనులోకి రావడం వల్ల పార్సిల్ ఎక్స్‌ప్రెస్‌ను ఢీకొనడం సంభవించింది.

భూసావర్‌లోని రైల్వే అధికారులు, వైద్య సిబ్బంది సహాయంతో వెంటనే బద్లీకి తరలి వెళ్ళారు.

విదేశీ పర్యటనపై ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 18 : ప్రధానమంత్రి ఇటీవల తాము జరిపిన పర్యటనలను గూర్చి చేసిన ప్రకటనపై చర్చ జరిపేందుకుత్సరలో తేదీ నిర్ణయించ గలమని ఈ వేళ లోక్‌సభలో సభాపతి శ్రీ ఎస్. నంజీవరెడ్డి చెప్పారు.

అంతర్జాతీయ వ్యవహారాలను గూర్చి సభ్యులు ప్రస్తావిస్తున్న కొన్ని సమస్యలను ఈ సందర్భంలో చర్చించవచ్చునని ఆయన అన్నారు.

ఆపార పరిస్థితిని గూర్చి, కాశ్మీర్‌లో ఇటీవల పాకిస్తానీల ఆక్రమణ ప్రవేశం వల్ల ఏర్పడిన పరిస్థితిని గూర్చి, ఆ తరువాత చర్చ జరుగుతుందని పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి డా. రాంసుభాగ్‌సింగ్ ప్రకటించారు.

ట్రాన్సిస్టర్లు

అల్‌వరల్డ్ 3 బ్యాండ్ "రేడియో" "67" ట్రాన్సిస్టర్లకు వాయిదాపద్ధతిన ఖరీదులెల్లించేటట్లు ఆర్డర్లు పొందినవి పరిమిత కాలంలో రు.500/- లు పంపినందుకు. వివరాలకు వ్రాయండి. J. L. Hanson & Co., APM, P. B 1288, Delhi 6.

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5—50, (1) కొత్త కాశ్మీరు (2) సుప్రీగార్ (3) యువజన పద్యములు (4) 84 ఆసనములు (5) రహస్య పోటోఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు.2/—. పోస్టేజి, ప్యాకింగి ఆదనం. ఇంగ్లీషులో వ్రాయండి.
SULEKHA TRADERS, (WAT-7 Beat No. 13, Aligarh.

వెలకు రు. 25 మాత్రమే. టేబిల్ వాయిదాలపై వెల్లించి, ఆలీ వరల్డ్ ట్రాన్సిస్టర్ పొందండి. ప్రపంచ ఖ్యాతిగల, ఆకర్షణీయం, శక్తి వంతం పనిచేసట్టి అత్యద్భుత 'వరల్డ్ వాయిస్' పోర్టబుల్ 3బ్యాండ్ మీ ఆర్డరు నేడే పంపండి.
ALL WORLD AGENCY Kalyanpura, Delhi 6.

CHANGE OF NAME

I Dhulipalla Hanumantha Rao son of Sri D Sathyanarayana Rao age 22 years working as ... and residing at Nathirtham village & post Vidavalur station Kovur Taluk ... P. hereby give public notice that I change my existing name ... Dhulipalla Hanumantha Rao

ముద్రాసు ప్రభుత్వము ప్రభుత్వ చందనకలపఅమ్మకం

ముద్రాసు అటవీశాఖకు చెందిన చందనం వేలము అమ్మకములు తేదీ 4 డిసెంబరు 1967 సోమవారంనాడు తిరువత్తూరు (ఉత్తర ఆర్కాట్‌జిల్లా)లోనుండు (సుమారు 400 టన్నులకు)నకు తే 6 డిసెంబరు 1967 బుధవారంనాడు సత్యమంగలం(కోయంబత్తూరుజిల్లా)యందు సుమారు 185 టన్నులకు)నకు జరుపబడును. పూర్తి వివరములకు డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు వేలూరు పడమటి డివిజన్, తిరువత్తూరు (ఉత్తర ఆర్కాటుజిల్లా) మరియు కోయంబత్తూరు నార్త్‌డివిజన్, కోయంబత్తూరు పొందవచ్చును.
ఎస్. ఎం. ఎ. అజ్జన్
సేలం 14—11—67 } కన్సర్వేటర్‌ఆఫ్ ఫారెస్ట్ సేలం సర్కిల్.

రాష్ట్ర శాసనసభను సమావేశపరచాలి

తక్షణ సమస్యలపై చర్చకు : నలుగురు ప్రతిపక్ష శాసనసభ్యుల విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 19—జనవరి ఏడవ తేదీలో శాసన సభ సమావేశమయ్యేవరకు వాయిదా వేయ నీలుచేయటమంటే అనేక సమస్యలపై చర్చించే నిమిత్తం వెంటనే శాసన సభను సమావేశ పరచాలని రాష్ట్ర శాసన సభ సభాపతికి విజ్ఞప్తి చేస్తూ శాసన సభ్యులు శ్రీయుతులు కె. వి. నరసింగరావ్ (ఇండిపెండెంట్), టి. అచ్చమ్మరెడ్డి (ఇండిపెండెంట్), మహమ్మద్ రజాబ్ అలీ (అనాదా కమ్యూనిస్టు), జె. కృష్ణమూర్తి రావు (రిపబ్లికన్) అప్పదాత మాధవరావు (జనసంఘం)లు నేడిక్కడ సంయుక్త ప్రకటన చేశారు.

తీరకాల సమావేశాన్ని వాయిదా వేయడాన్ని వారు నిరసిస్తూ, ఈ చర్య ప్రజాస్వామ్య సూత్రాలకు వ్యతిరేకమని, పరిణామ ఆధ్వాన్న మవుతున్న రాష్ట్రంలోని ముఖ్య సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడానికి గల ప్రజాస్వామ్య హక్కును నిరాకరించడమే కాగలదని పేర్కొన్నారు.

దియ్యం ధరలు, పంచదారి పన్ను, బస్సు రేట్లు పెరిగినందుకు నిరసనగా హైదరాబాద్ నగరంలో ఆందోళన ప్రారంభం కాగలదని కూడా వారు ప్రకటించారు.

నిరంతరం పెరుగుతున్న సమస్యలకు, రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో దియ్యం లభించనందుకు నిరసనగా, అఖిలపక్ష కార్యాచరణ సంఘం పిలుపు ఇచ్చినప్పుడు ఆందోళనలో పాల్గొనడానికి సిద్ధంగా ఉండవలసిందిగా ఈ శాసన సభ్యులు తమ ప్రకటనలో రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

లక్షలాది ప్రజలు తిండిగింజలు లభించక మరణాల పాలవుతున్న ప్రస్తుత క్లిష్ట సమయంలో కాంగ్రెసు, మరి కొన్ని పార్టీలు భాషా సమస్యను ముందుకు తీసుకురావడం పట్ల వీరు వివారం వక్తపరచారు. పేదలు మరింత నిరుపేదలవుతున్నారని, కలవారికి, లేని వారికి మధ్య గల అంతరాన్ని పూడ్చాలని, పరిస్థితి మరింత అధ్వాన్న రూపం దాల్చరాదని వీరు తమ ప్రకటనలో పేర్కొన్నారు. (స్వ. వి.)

ఖోస్లా కమిషన్ సిఫారసులు రాష్ట్ర పోలీసు దళాలకు వర్తింపజేయాలని విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబరు 19—ఖోస్లా కమిషన్ సిఫారసులను అమలు పరచాలని, దేశమంతటా గల రాష్ట్ర పోలీసు దళాలకు కూడా వర్తింప జేయాలని ఆంధ్రప్రదేశ్ పోలీసు ఎస్. జి. ఒ.ల సంఘం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఈ సంఘం నేడిక్కడ ఒక పత్రికా ప్రకటనలో ఖోస్లా కమిషన్ సిఫారసులేవైన పేర్కొన్న పద్ధతి అనుసరిస్తున్నదానికంటే తక్కువగా ఉన్నదని, కాని పోలీసు దళం అతి క్లిష్టమైన సమస్యల పరిష్కారం విషయంలో కమిషన్ చేసిన కృషికి క్రింది గ్రేడు ఉద్యోగులు అభినందనలు తెలుపుతున్నారని తెలియజేశారు.

నివాస సౌకర్యాలు, ప్రయాణ భత్యం, పోలీసులు మొదలైన సమస్యలపై చేయబడిన సిఫారసులు పోలీసు సిబ్బంది ప్రధానమైన సమస్యలను గురించి కమిషన్‌కు పూర్తిగా తెలుసన్న విషయం వ్యక్త మవుతోందని, ఖోస్లా కమిషన్ సిఫారసులను రాష్ట్ర పోలీసు దళాలకు వర్తింప జేయడంలో కేంద్ర ప్రభుత్వం ఆవశ్యమైన చట్ట బద్ధ చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నారని పై ప్రకటనలో పేర్కొనబడింది.

పౌను విలువ తగ్గింపు ఔచిత్యం

బ్రిటిష్ వర్గాల వివరణ

లండన్, నవంబరు 19 : పౌండ్ విలువ అంతర్జాతీయ సరుకుల మార్కెటులో పెంచడంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడానికి పన్నిన గడ్డు పరతులవల్ల లేబర్ పార్టీ ప్రభుత్వం సర్వనాశనం కావచ్చునన్న భావంతో బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్, ఆయన మంత్రి వర్గ సహచరులు పౌండ్ విలువ తగ్గించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

స్టెర్లింగ్ విలువను నిలబెట్టేందుకు 350 కోట్ల డాలర్లు మేరకు రుణం తీసుకొనడమా లేక, పౌను విలువను 30 శాతం మేరకు తగ్గించడమా అన్నదే సమస్యగా పరిణమించింది.

దినవల్ల గొలుసు కట్టుగా అనేక పరిణామాలు సంభవించి, డాలర్, జర్మన్ మార్కు, ఫ్రెంచి ఫ్రాంక్, మరో నది దేశాల ఇతర దేశాల కరెన్సీల విలువనుకూడా తగ్గించవలసి రావడం, అంతర్జాతీయ ద్రవ్యం మార్కెట్టు స్వరూపం దెబ్బతిని పోవడం సంభవించేది.

పౌండ్ విలువ తగ్గింపు అంత భారీ ప్రమాణంలో జరగివుంటే దౌత్యరంగంలోకూడా మరికొన్ని ఇతర పరిణామాలు సంభవించేవి.

బ్రిటన్ పశ్చిమ జర్మనీలోని రైన్ ప్రాంతం నుంచి తన సైన్యాలను పెద్దపెట్టున నడపవలసి వచ్చేది. ఇప్పటికే ఆ సైన్యంలో కొంత కోత విధించడం జరుగుతుందనుకుంటున్నారు.

సింగపూర్, మ్లేయా సింధుశాఖ, మలేసియా నుంచే విదేశాలలోని కీలకమైన స్థావరాలనుంచికూడా బ్రిటిష్ సైనిక దళాలను ఉపసంహరించవలసి వచ్చేది. రక్షణ ఖర్చు 10 కోట్ల పౌండ్ మేరకు తగ్గిస్తున్నట్లు ప్రభుత్వంచేసిన ప్రకటనకు అనుగుణంగా ఆ ప్రాంతాలలోని స్థావరాలను కొంతవరకు తగ్గించవచ్చు.

ప్రభుత్వ ఖర్చులలో ఇప్పుడు ప్రకటించిన దానికంటేకూడా పొదుపు కోతలు విధించవలసి వచ్చేది.

అంటే 14.3 శాతం మేరకు పౌను విలువ తగ్గించాలని రాజీనామా ఇప్పుడు చేసిన నిర్ణయం మూలంగా విల్సన్ ప్రభుత్వం పార్లమెంటులోనూ, బయటకూడా రాజకీయంగా పెద్ద చిక్కులు ఎదుర్కోవలసి వచ్చేట్లు కనిపిస్తోంది.

పౌను విలువ తగ్గింపు మూలంగాను, సరఫరాపై ఆంక్షలు విధించినందువల్లను పేద వారికి కలిగే ఇబ్బందులను నివారించడానికి ప్రత్యేక చర్యలు తీసుకొనుట్లు విల్సన్ ప్రభుత్వం ప్రకటించింది.

పౌను విలువ తగ్గింపు ఫలితంగా బ్రిటిష్ ఎగుమతులు, ప్రపంచమార్కెట్‌లో పోటీ బాగా తట్టుకొనగలుగుతాయి. అయితే బ్రిటన్ దిగుమతులకు అధికధరలు చెల్లించవలసివచ్చింపజేస్తాయి.

విలువ తగ్గింపువల్ల బ్రిటన్ అంతర్జాతీయ వాణిజ్య అవకాశాలు మెరుగు అయ్యాయనున్నారు.

డాలర్ విలువ తగ్గించేది లేదు

జాన్సన్ స్పష్టీకరణ

వాషింగ్టన్, నవంబర్ 19. బ్రిటిష్ పౌను మారకపు విలువను తగ్గించడం దృష్ట్యా, డాలర్ విలువను తగ్గించేది లేదని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నిన్న రాత్రి స్పష్టం చేశారు

పౌను విలువ తగ్గించడంవల్ల ప్రపంచ మార్కెట్‌లో బ్రిటిష్ ఆర్థికపరిస్థితి అభివృద్ధిని సాధించగలదని నమ్మినట్లు మన్నారు.

బ్రిటిష్ ఆర్థిక పరిస్థితి మెరుగు కావడానికి మూడేండ్ల డాలర్ల బంగారు నిల్వలు 7 కోట్ల డాలర్లు యిస్తున్నదని అమెరికా నుంచి బ్రిటిష్ వారిపై వ్యాఖ్యానించడానికి అమెరికా ఆర్థికశాఖ అధికారులు అంగీకరించలేదు.

అంతర్జాతీయ ద్రవ్యనిధానాన్ని పటిష్టమైనదిగా ఉంచడానికే ప్రపంచంలోని స్వేచ్ఛా రాజ్యాలు కృషిచేయటంలో ఉన్నాయనున్నారు. అమెరికా తన అంతర్జాతీయ ద్రవ్య బాధ్యతలను నిర్వహిస్తూనే ఉంటుందని ఆయన చెప్పారు.

ప్రస్తుత ధర అవున్సు 35 డాలర్ల వంతున బంగారాన్ని కొనడానికి, అమ్మడానికి అమెరికా సిద్ధమైనట్టు ఉన్నదన్నారు.

వ్యాపారంలో కలిగిన లోటును పూర్తి చేసికొనడానికి బ్రిటన్ అనేక సంవత్సరాలుగా ప్రత్యేకమైన కృషి చేసింది కాని స్టెర్లింగు విలువ నిర్దిష్టంగా కొనసాగుతుందని ప్రాథమిక సమస్యను ఎదుర్కోవలసివచ్చిందన్నారు.

విలువ తగ్గింపువల్ల బ్రిటన్ అంతర్జాతీయ వాణిజ్య అవకాశాలు మెరుగు అయ్యాయనున్నారు.

పాకిస్తాన్‌తో వస్తుమార్పిడి : భారత్‌కు తీవ్ర నష్టం

యుద్ధంలో జప్తుచేసిన సామగ్రి విషయంలో

రావల్పిండి, నవంబర్ 19

భారత్, పాకిస్తానీల మధ్య 1965లో జరిగిన యుద్ధంలో ఉభయ పక్షాలవారు స్వాధీన పరచుకున్న వస్తువులను యుద్ధానంతరం పరస్పరం బదిలీ చేసుకున్నప్పుడు ఈ రేటు నారాలలో భారత్ తీవ్రంగా నష్టపడినట్లు అధికార అంచనాలను బట్టి వెల్లడైంది

[illegible] పరిశీలనకు సంబంధించిన [illegible] పేర్కొన్నారు.

[illegible] పరిణామ తర్వాత పాకిస్తానీ పౌను [illegible] 80 శాతం మేరకు భారత్ తిరిగి లభ్యమైనదనీ, భారత్ వస్తువులలో 10 శాతం మాత్రమే పాకిస్తాన్ తిరిగి పంపిందనీ [illegible] పేర్కొన్నారు.

1965 యుద్ధం సందర్భంలో తమ మొత్తం 101 కోట్ల రూపాయల మేరకు సామగ్రి నష్టపోయామని భారతీయ సంస్థలవారు తెలియజేశారు. ఇష్టపడిన స్థిర, చరాస్తులు పోరుకు, వ్యాపార సంస్థలకు చెందినవి. ఇండియన్ ఎయిర్ లైన్స్ సంస్థ నుంచి కంపెనీలు కూడా మరుకు నష్టపడిన వాటిలో వున్నవి.

యుద్ధవిరమణజరిగిన తర్వాత వస్తుమార్పిడి విషయమై రెండు దేశాలమధ్య అధికార స్థాయిలో సంభాషణలు జరుగలేదని అభిజ్ఞవర్గాలవారు తెలిపారు.

కాని భారత్ ఏకపక్షంగా చర్య తీసుకుని పాక్ వస్తువులను తిరిగి అప్పగించింది.

1966 లో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు రెండు దేశాలు చెరి ఒక నౌకను బదిలీ చేసుకున్నాయి. ఇంకా చెరి ఒక నౌకను ఇవ్వవలసి ఉన్నదనీ అందులో పెట్టుకున్నాయి.

పాకిస్తాన్ ఇప్పటికే ఒక సముద్ర నౌకను, నాలుగు చిన్న నావలను, 173 పడవలను స్వాధీనం పెట్టుకున్నవి.

1965 సెప్టెంబరు ఆరవ తేదీన పాకిస్తాన్, భారతీయ నౌకలపై దాడి చేయడం ప్రారంభించి, అదే సమయంలో పాక్ రేవులో వున్న రెండు భారతీయ నౌకలను స్వాధీన పరచుకున్నది. ఇందుకు ప్రతిగా మరుసటి పాకిస్తానీ నౌకలను భారత్ దిగ్బంధించింది.

ఈ నౌకలలో మొత్తం 10 కోట్ల రూపాయల విలువగల సరుకు కలదని భీమా కంపెనీలు ప్రకటించాయి. పాకిస్తాన్ వశ పరుచుకున్న భారతీయ వస్తువులలో పెచ్చు భాగం యంత్రాలు, మోటారు కార్లు, ఔషధాలు, ఆహార పదార్థాలు వున్నాయి. 26 లక్షల రూపాయల విలువగల టేలిఫోన్ సామగ్రి కూడా వున్నది.

అమలాపురంలో 144 వ సెక్షన్

నడి వీధిలో రామభద్రరాజుపై మోటార్ కార్మికుల దౌర్జన్యం

అమలాపురం, నవంబరు 19 : మొన్న బస్సు సంఘటన సందర్భంగా మోటారు కార్మికులు కొంత మంది కళాశాల విద్యార్థులను విచ్చలవిడిగా అయిదు గంటలకు కొట్టినట్టు తెలుస్తున్నది.

కళాశాల సంఘం అధ్యక్షుడు శ్రీ నడింపల్లి రామభద్రరాజు, కార్యదర్శి శ్రీ కృష్ణమోహన్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ జి. సుందరమ్ బస్సుస్టాండుకు వెళ్ళారు. మన వారంతో సమావేశాలు అయిపోయిందంగా అలంపుగా ఉద్రిక్తత నెలకొన్నది. రామభద్రరాజుపై దాడి చేశారు. జీవుపై రాళ్ళు రువ్వారు. శ్రీ రామభద్రరాజుకు గాయాలయినాయి. విద్యార్థులు, తదితరులు పోగయి రామభద్రరాజును ఎస్. కె. సి. సి. హాస్టలు లోనికు తీసుకువెళ్ళారు

తాలూకా మేజిస్ట్రేట్ శ్రీ టి. గోపాలరావు 144వ సెక్షన్ 30 రోజుల వరకు విధించారు.

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. ఎ. నారాయణస్వామి కాకినాడ నుంచి రాత్రి తొమ్మిది గంటలకు వచ్చారు.

శ్రీ రామభద్రరాజుతోను, మోటారు కార్మికుల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులతో సంప్రతింపులు జరిపారు.

కళాశాల కార్యదర్శి శ్రీ కృష్ణమోహన్, ప్రిన్సిపాల్ టి. పి. రామేశమ్, కె. ప్రభాకర్ రావు, ఎ. కె. ప్రకాశం, పి. సూర్యారావు, టి. శాస్త్రివారాయణమూర్తితో కూడా ఆయన సమాలోచనలు జరిపారు. పూర్తి కార్యాచరణ జరుపుతామని పోలీసు సూపరింటెండెంటు హామీ యిచ్చారు. అంతర్జిల్లాలు ప్రశాంతంగా ఉంగా ఉన్నవి. కేవ కళాశాల మూసివేశారు. కొమరగిరిలో బస్సు కార్మికులకు నిలువ సోదరులు. బస్సుకార్మికులు నిలువ సంత్రి శ్రీ కాపులేని రాజు వచ్చారు. నిన్నటి నుంచి వార్తాపత్రికలు రాలేదు.

షిల్లాంగ్‌లో భూకంపం

[illegible]

తంతి. తపాల ఏర్పాట్లలో ఆంధ్రప్రదేశ్ ముందంజ

ఆంధ్ర సర్కిల్ డైరెక్టర్ వివరణ

హైదరాబాదు, నవంబరు 18 : ఆంధ్ర సర్కిల్‌లో తంతి, తపాల కార్యాలయం లేనటువంటి గ్రామం ఒక్కటికూడా లేదనీ, ఈ సర్కిల్‌లో తపాలా కార్యాలయాల అత్యధిక సంఖ్యలో అంగా 12,400 కలవని ఆంధ్ర సర్కిల్ పోస్టల్ సర్వీసుల డైరెక్టర్ శ్రీ కె. సి. శర్మ నేడిక్కడ జరిపిన విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

పోస్టాఫీసుల విషయంలోనేకాక, టెలిగ్రాఫ్ ఎక్స్ఛేంజీలుకూడా ఆంధ్రప్రదేశులోనే అత్యధిక సంఖ్యలో కలవని ఆయన చెప్పారు.

ఈ యేడాది మొదటి తొమ్మిది మాసాల లోనే ఆయన శాఖవారు 4800 కొత్త టెలిఫోన్ కనెక్షన్లు (హైదరాబాద్‌లోనూ) ఇచ్చారని, అలాగే 33 కొత్త టెలిఫోన్ ఎక్స్ఛేంజీలను, 32 టెలిగ్రాఫ్ కార్యాలయాలను, 23 పోస్టల్ పబ్లిక్ కాల్ ఆఫీసులను కొత్తగా ఏర్పాటు చేశారని తెలిపారు

ఈ యేడాదిలోని మిగతా మూడు మాసాల కాలంలోను, 1500 కొత్త టెలిఫోన్ కనెక్షన్లు ఇవ్వగలమని, వచ్చే ఆరు మాసాలలో మరి మూడు వేల కొత్త టెలిఫోన్ కనెక్షన్లు ఇవ్వగలమని ఒక ఏడాది కాలంలో వెయిటింగు జాబితాలో వున్న మిగతా పోస్టులకు కూడా కనెక్షన్లు ఇవ్వగలమని భావిస్తున్నా మన్నారు.

వివిధ జిల్లాలలో కొత్త టెలిఫోన్ ఎక్స్ఛేంజీలను ప్రారంభించే ప్రతిపాదన కలదని తెలిపారు.

సేవింగ్ సౌకర్యాలు కూడా గలిగిన పోస్టాఫీసులు ప్రస్తుతం 4,900 కలవని, మొత్తం 17 కోట్ల రూపాయల డిపాజిట్లుగల ఏడు లక్షల సేవింగ్స్ ఎకౌంట్లు వున్నవని శ్రీ శర్మ పేర్కొన్నారు.

పోస్టాఫీసుకు వచ్చిన వారు చాలాసేపు వేచి వుండవలసి వస్తున్నదన్న ఫిర్యాదులు చాలా కాలంనుంచి వస్తున్నవని, ప్రజల పదిపదిహేను నిముషాలకు మించి వేచివుండకుండా వుండేటట్లు ఏర్పాట్లు చేయాలని తాము కృషిచేస్తున్నామని ఆయన చెప్పారు,

తంతి, తపాలశాఖ వారోత్సవం సందర్భంగా శ్రీ శర్మ పై వివరాలు ప్రకటించారు.

హైదరాబాద్‌లో ప్రధాని అభినందన సభ

హైదరాబాద్, నవంబర్ 19— ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి 50వ జన్మదినోత్సవ సందర్భంగా నేడిక్కడ స్త్రీలు, పిల్లలు జరిపిన బహిరంగ సభలో శ్రీమతి గాంధికి అభినందనలు తెలిపారు.

ఈ సభకు అధ్యక్షతన వహించి నగర్నర్ నవీనమణి శ్రీమతి పిన్నమ్మ థామపిళ్లై మాట్లాడుతూ, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిర్విరామ కృషివల్లను, సత్సమన్వయవల్ల సామభూతితో వ్యవహరిస్తున్నందునను, దేశంలోని క్లిష్ట సమస్యలను దక్షతతో పరిష్కరిస్తున్న కారణంగాను ప్రజల విశ్వాసాన్ని చూరగొనగలిగారని చెప్పారు.

సరూదార శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ మాట్లాడుతూ, దేశంలో సాంఘిక, ఆర్థిక అభివృద్ధి రంగాలలో మహిళలు ప్రముఖపాత్ర నిర్వహించాలని ఉద్బోధించారు.

తొలుత బారిస్టర్ శ్రీమతి భాను సిల్లేకు గౌరవ సందేశం సమర్పించారు. ఈ సందర్భంలో ప్రసిద్ధ మహిళ చిత్రకళాలాల ప్రదర్శన కూడా ఏర్పాటు చేశారు.

నగరంలోని వివిధ మహిళా సంస్థల ప్రతినిధులు కూడా ఈ సభలో ప్రసంగించారు.

అంధ్ర చేనేత పరిశ్రమ పరిస్థితి

కేంద్ర వాణిజ్య మంత్రితో ప్రతిపక్ష కోటయ్య చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 19 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పారిశ్రామిక, ఆర్థిక విధానాల ఫలితంగా ఆంధ్ర చేనేత పరిశ్రమ దీర్ఘ సంక్షోభంలో పడిందని ఆంధ్రప్రదేశ్ చేనేత జనసారి సమితి ప్రధాన కార్యదర్శి శ్రీప్రతిపక్ష కోటయ్య నేడిక్కడ చెప్పారు.

అనేక మంది చేనేత పనివారు నిరుద్యోగులైనారని, వీవర్స్ కోఆపరేటివ్‌లలో, చేసిన వారిలో 60 శాతం మందికి పైగా ఈ సంక్షోభంవల్ల దెబ్బతిన్నారని ఆయన తెలిపారు.

నల్గొండ ప్రజాపరిషత్ అయిదు లక్షల నకిలీ సుగ్గాలను పరిగణించడంవల్ల చేనేత పరిశ్రమ మరింత దెబ్బతిని పోగలదని ఆయన చెప్పారు. శ్రీ కోటయ్య కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ దినేష్ సింగ్‌ను, ప్రణాళిక సంఘం సభ్యులు శ్రీ ఎల్. వెంకట్రామన్‌ను కలుసుకుని చర్చించారు.

హైదరాబాద్‌లో ప్రధాని అభినందన సభ

హైదరాబాద్, నవంబర్ 19— ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి 50వ జన్మదినోత్సవ సందర్భంగా నేడిక్కడ స్త్రీలు, పిల్లలు జరిపిన బహిరంగ సభలో శ్రీమతి గాంధికి అభినందనలు తెలిపారు.

ఈ సభకు అధ్యక్షతన వహించి నగర్నర్ నవీనమణి శ్రీమతి పిన్నమ్మ థామపిళ్లై మాట్లాడుతూ, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిర్విరామ కృషివల్లను, సత్సమన్వయవల్ల సామభూతితో వ్యవహరిస్తున్నందునను, దేశంలోని క్లిష్ట సమస్యలను దక్షతతో పరిష్కరిస్తున్న కారణంగాను ప్రజల విశ్వాసాన్ని చూరగొనగలిగారని చెప్పారు.

సరూదార శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ మాట్లాడుతూ, దేశంలో సాంఘిక, ఆర్థిక అభివృద్ధి రంగాలలో మహిళలు ప్రముఖపాత్ర నిర్వహించాలని ఉద్బోధించారు.

తొలుత బారిస్టర్ శ్రీమతి భాను సిల్లేకు గౌరవ సందేశం సమర్పించారు. ఈ సందర్భంలో ప్రసిద్ధ మహిళ చిత్రకళాలాల ప్రదర్శన కూడా ఏర్పాటు చేశారు.

నగరంలోని వివిధ మహిళా సంస్థల ప్రతినిధులు కూడా ఈ సభలో ప్రసంగించారు.

పి. సి. సి. సభ్యులుగా 12గురు సోదరులు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 18 : ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులుగా ఎన్నికైనట్లు నేడు ప్రకటించబడిన వారిలో పన్నెండు మంది అన్నదమ్ములు, ఇరువురు తండ్రికొడుకులు వున్నారు.

గుంటూరు జిల్లానుంచి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తోడబుట్టిన ఆయన పెద్ద సోదరుడు శ్రీ కాసు వెంకటరెడ్డి కూడా ఎన్నికయ్యారు.

అలాగే నరంగల్లు జిల్లా నుంచి మాజీ మంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి, శ్రీ సూకల నర్సోత్తమరెడ్డి ఎన్నికయ్యారు.

విశాఖపట్నం జిల్లా సభ్యులలో శ్రీయుతులు రాజా సాగి సీతారామరాజు, రాజా సాగి మూర్తి నారాయణరాజు, కె. అప్పదొర, కె. అప్పల స్వామి వున్నారు.

తూర్పు గోదావరిజిల్లానుంచి ఎన్నికైన వారిలో శ్రీ పి. బి. పి. పట్టాభిరామారావుతో పాటు శ్రీ ఎస్. బి. పి. కె. సత్యనారాయణరావు కూడా వున్నారు.

ఖమ్మం జిల్లానుంచి జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ లక్కినేని నరసయ్య, ఆయన సోదరుడు శ్రీ లక్కినేని వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు.

చిత్తూరుజిల్లాలో వ్యవసాయమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, ఆయన కుమారుడు శ్రీ పెద్దిరెడ్డి చెంగారెడ్డి సభ్యులయ్యారు.

ఇంతవరకు ఎన్నికైన వారిలో స్త్రీ సభ్యులు ఏడుగురు మాత్రమే. వారిలో అనంతపురం జిల్లానుంచి శ్రీమతి బి. రుక్మిణమ్మ, మహబూబ్‌నగర్‌నుంచి శ్రీమతి శాంతాబాయి, ఇయి లక్ష్మీదేవమ్మ, హైదరాబాద్ జిల్లానుంచి శ్రీమతి పద్మగం లక్ష్మీబాయి, హైదరాబాద్ నగరంలో శ్రీమతి రోడామిస్త్రీ, సీతాయిగారీ, సరోజినీవుల్లారెడ్డి వున్నారు.

భారత్‌తో స్నేహసంబంధాలు

పాకిస్తాన్ ఆకాంక్ష

అయూబ్‌ఖాన్ వివరణ

రావల్పిండి, నవంబరు 18: భారతితో సహా అన్ని దేశాలతోనూ స్నేహ సంబంధాలు నెలకొల్పుకోవాలని పాకిస్తాన్ అభిలషిస్తున్నదని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ పేర్కొన్నారు

పాకిస్తాన్ ముస్లింలీగ్ పార్టీ కార్య వర్గ సమావేశంలో గతరాత్రి ఆయన ప్రసంగించారు. ముస్లింరాజ్యం సమైక్యత కోసం పాకిస్తాన్ కృషి చేయాలన్నారు. అంతర్జాతీయ బృందాలకు కట్టుబాటు, సమానత్వం న్యాయం, సార్వభౌమ ప్రతిపత్తి ప్రాతిపదికగా భారతి కోసంచి యిరుగు పొరుగు సంబంధాలు నెలకొల్పు కోవడానికి కృషిని కొనసాగిస్తామన్నారు.

చట్టబద్ధంగా, నైతికంగా కాశ్మీర్‌భారత్‌లో అంతర్భాగమేనని భారత్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి యిటీవల చేసిన ప్రకటనను పాకిస్తాన్ గట్టిగా తోసివుచ్చింది. విదేశాంగ మంత్రి శ్రీ సర్దార్జా కార్యవర్గం వారికి చెప్పారు

** ఆకాశవాణి **

తెలుగులో వార్తలు

ఉ॥7 మ॥1 50 సా॥7

రంగంలో వార్తలు

ఉ॥8 మ॥1 30 సా॥6 రా॥9.

మంగళవారం, నవంబర్ 21

హైదరాబాద్ -ఎ

(405.4 మీటర్లు)

ఉ: 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 వాద్య గోష్ఠి 7.15 విజయవాడ వరి 7.45 సుగమ సంగీతం 8.30 విజయవాడ వరి.

మ: 11.45 ఉన్నతపాఠశాలలకు 12.30 రాష్ట్రీయం కార్యక్రమము 1 00 వనితా వాణి 1.40 చిత్రసీమ 2.00 గానసుధ

సా: 5.30 స్థానికప్రకటనలు 5.35 విజయవాడ వరి 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 ముఖ్య ప్రకటనలు 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.15 వెలుగుబాట 7.30 రేడియో వార్తావాహిని 7.45 స్వవేశీకమ్మవుల మనోగానము 8.00 మీరు కోరిన పాటలు 8.40 వాద్య సంగీతం 9.30 విజయవాడ వరి 10.40 జనగణమన

హైదరాబాద్ -బి

మ: 2.10 ఉర్దూలో వార్తలు 2.20 కన్నడ పాటలు 2.30 స్త్రీల కార్యక్రమము రా: 8.30 అబ్దుల్‌కరీం ఖాన్ 10.00 జనగణమన.

విజయవాడ

(307.1 మీటర్లు)

ఉ: 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 జపాలు ఫలం 7.15 ఎస్. ఎస్. ఎస్. అగస్త్యాధ పాటలు: గాత్రం 8.30 పెరి సుబ్బారావు: వేణువు

మ: 11.45 ఉన్నతపాఠశాలలకు 12.30 రాష్ట్రీయం కార్యక్రమము 1 00 వనితా వాణి 2 01 చిత్రతరంగిణి

సా: 5.30 స్థానికప్రకటనలు 5.35 లలిత సంగీతం 6 05 ప్రాంతీయ వార్తలు 6.15 వాద్యబృందము 6.30 వంటసీమలు 7 15 వెలుగుబాట 7.30 రేడియో వార్తావాహిని 7.45 స్వదేశీకమ్మవుల మనోగానము 8.00 మీరు కోరిన పాటలు 8.40 వాద్య సంగీతం 9.30 విజయవాడ వరి 10.40 జనగణమన

మద్రాసు -ఎ

(416 7 మీటర్లు)

ఉ: 6.00 వందేమాతరం 6 45 సంగీత పుష్పం 7.30 వినాయకునికై గేయాలు 8.30 వాద్య సంగీతం 8 45 గీతవాంజరి 9.15 ఏణ 9 45 కల్పకం సుబ్రహ్మణ్యం గాత్రం 10.30 మధురగీతం.

మ: 11.55 ప్రాంతీయ సెయింటిగిల్ 1.30 వాద్యగోష్ఠి 1 45 చిత్రగానం.

సా: 5 30 టి రంగమ్మాల్: వీణ 6.30 వాద్య సంగీతం 6.45 చిత్రగానం 8 30 విజ్ఞాన విహారసం 8 15 జనరాజగోర్: నాటిక 8.45 బుర్రిపై 9 15 సులోచన మహాదేవి గాత్రం 11.30 హిందూస్థానీ సంగీతం 12.00 జనగణమన

బందరు మునిసిపల్ ఎల్డర్‌మెన్

బందరు, నవంబరు 18 : బందరు మునిసిపల్ కౌన్సిలుకు ఎల

రాష్ట్రపతికి అజయ్‌ముఖర్జీ లేఖ: కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం చర్చ

ముఖ్యమంత్రిని సంభాషణలకు ఢిల్లీ ఆహ్వానించాలని ఒక వర్గం అభిప్రాయం

న్యూఢిల్లీ, నవంబర్ 18

పశ్చిమబెంగాల్‌లోని ప్రస్తుత రాజకీయపరిస్థితిలో గవర్నర్‌కు ఎలాంటి అధికారాలు వున్నాయన్న సమస్యను సుప్రీం కోర్టు అభిప్రాయానికి నివేదించాలని రాష్ట్ర మంత్రివర్గం భారత రాష్ట్రపతికి చేసిన అభ్యర్థనను పరిశీలించడానికి కేంద్ర మంత్రివర్గానికి చెందిన అంతరంగిక వ్యవహారాల ఉపసంఘం నేటిరాత్రి 90 నిముషాలసేపు సమావేశం జరిపింది.

ఉపసంఘం తీసుకొన్న నిర్ణయాలను చాలా గోప్యంగా వుంచుతున్నారు.

ఉపసంఘం సమావేశానికి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షత వహించారు.

ఉపసంఘం సమావేశానికి ముందు అధికార ప్రతినిధి ఒకరు విలేకరులతో మాట్లాడుతూ, పశ్చిమబెంగాల్ కేరళ రాష్ట్రపతి ఆమోదించవలసిన విధి లేదన్నారు.

బెంగాల్ ముఖ్యమంత్రి లేఖలోని సమస్యను పరిశీలించిన తర్వాత ఆ కేరళ సుప్రీంకోర్టు వున్నదమో లేకఆమోదించడమో నిర్ణయించేది రాష్ట్రపతేనని . ఆయన చెప్పారు.

బెంగాల్ ప్రభుత్వ లేఖను ప్రత్యేకదూత రాష్ట్రపతికి నేటి మధ్యాహ్నం అందజేశారు. రాష్ట్రపతి వెంటనే దానిని దేశీయాంగశాఖ పరిశీలనకు పంపారు.

రూరీ వెళ్ళిన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేటి మధ్యాహ్నం లుక్ డకు తిరిగి వచ్చిన వెంటనే ఉపసంఘం సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుత పరిస్థితిని [illegible] కేంద్ర ప్రభుత్వానికి [illegible] విధంగా తేలుతాయి మంత్రులలో ఒకవర్గం అభిప్రాయపడినట్టు అభిజ్ఞ వర్గాలవారు చెప్పారు. ఈ సమస్యపై చర్చించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అజయ్ ముఖర్జీని ఉపముఖ్యమంత్రి జ్యోతిబాసును రాజధానికి ఆహ్వానించాలని వీరు సూచించినట్టు తెలుస్తున్నది.

మంత్రివర్గం మెజారిటీ కల్పించినట్టు అందిన సమాచారం ప్రతిపదికపై మంత్రివర్గాన్ని రద్దుచేసే హక్కు బలాబలాల పరీక్షకు శాసనసభ ఏర్పాటు చేసే హక్కు గవర్నర్‌కు కలదన్న అభిప్రాయాన్నిఅధికార వర్గాలవారు పునరుద్ఘాటించారు.అయితే రాజ్యాంగ బద్ధమైన యంత్రాంగం విఫలమైనట్టు గవర్నర్‌నుంచి వచ్చే నివేదికపై రాష్ట్రపతిపాలన విధింపు సమస్య ఆధారపడి వుంటుందని వారన్నారు.

అజయ్‌ముఖర్జీ ప్రకటన

కలకత్తా, నవంబరు 18—ఎలాంటి అవాంతర పరిస్థితి సంభవించినా ఎదురొడ్డి నడవాలని తాను ఎల్లప్పుడూ సిద్ధమేనని ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ నేడిక డ చెప్పారు.

డిసెంబరు 18వ తేదిన రాష్ట్ర శాసనసభలో బలాబలాల పరీక్షలో నెగ్గగలమన్న విశ్వాసంవున్నదా అని అడుగగా తాను పూర్తి గానం చేయజాలనని, అయితే ప్రజల మాతం ఐక్య సంఘటన ప్రభుత్వానికి అండగా వున్నారని విశ్వసిస్తున్నానని ఆయన అభిప్రాయపడ్డారు.

ముఖర్జీ లేఖకు తగు ప్రాధాన్యం

కలకత్తా, నవంబరు 18—గవర్నర్‌కు గల విచక్షణాధికారాల గురించి ప్రస్తావించిన ఏడు రాజ్యాంగ సంబంధమైన అంశాలను సుప్రీం కోర్టుకు నివేదించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ వ్రాసిన లేఖకు రాష్ట్రపతి లభించిన ప్రాముఖ్యాన్ని ఇవ్వగలరని ఐక్యసంఘటన మంత్రివర్గం నిర్ణయించిందని బెంగాల్ ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నేడిక డ అన్నారు.

సమీక్ష ఆహార సంస ఎన్నికలు

మూడవసారి బ్యాలెట్ జరపవలసిన పరిస్థితి

లోక్, నవంబరు 18— ఐక్యరాజ్య సమితి లోక్ వ్యవసాయ సంస్థ డైరెక్టర్ జనరల్ పదవికి నేడు రెండు పార్టు బ్యాలెట్ జరిగినా కూడా ఎవరూ ఎన్నిక కాలేదు. సోమవారంనాడు మరొకసారి బ్యాలెటు జరుగుతాయి.

డైరెక్టర్ జనరల్ పదవికి పోటీపడుతున్న ముగ్గురు అభ్యర్థులలో పోలండ్‌కు చెందిన శ్రీ టోయోర్కకు తొలి బ్యాలెట్‌లోను మిగిలినవారికంటే ఎక్కువ వోట్లు వచ్చాయి. రెండవ బ్యాలెట్‌లో 52, తొలి బ్యాలెట్‌లో 36 లభించాయి. యింకా రెండు వోట్లు వస్తే ఆయన ఎన్నికయ్యేవారు.

శాకాహార ప్రచారం అవశ్యకత

శ్రీ మొరార్జీ వివరణ

న్యూఢిల్లీ నవంబర్ 18—మానవత ఉన్నత స్థాయిని అందుకునేందుకు వీలుగా శాకాహారం స్వీకరించే జనాభాను విస్తరింపచేయాలని ఉప ప్రధాని శ్రీమొరార్జీదేశాయ్ నేడు ఇక డ 19వ ప్రపంచ శాకాహారమహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ పేర్కొన్నారు.

"నాకు దేముడిపట్ల ఎంతవిశ్వాసంవుందో శాకాహారం పట్ల కూడా అంతటి విశ్వాసం కలదని ఆయన మసాంకర్ ఆడిటోరియంలో సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

దర్శకులూ సభాధ్యక్షురాలు శ్రీమతి రుక్మిణి దేవి అరుండేల్, ఢిల్లీ మేయర్ శ్రీహంసరాజుగుప్తా కూడా మానవత నైతిక మత శాస్త్రీయ ఆర్థిక అంశాల దృష్ట్యా, ప్రపంచమంతటా ప్రజలకు తెలియచెప్పడం ద్వారా శాకాహార సిద్ధాంతాలను ప్రచారంచేయవలసిన ఆవశ్యకతను గురించి ప్రసంగించారు.

బ్రిటన్, ఐర్లాండ్, స్విట్జర్లాండ్, జర్మనీ, హాలండ్, స్వీడన్, డెన్మార్క్, స్పెయిన్, ఇజ్రేల్, కెనడా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, జపాన్ నుంచి 22 దేశాలకు చెందిన 100 మంది ప్రతినిధులు హాజరైనారు.

విజయవాడలో నిషేధాజ్ఞలు

ఉద్రిక్త వాతావరణం వారణంగా జారీ

విజయవాడ, నవంబరు 18—విజయవాడ పట్టణంలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితి దృష్ట్యా ఈ అర్ధరాత్రినుండి పోలీసులు రెగ్యులేటింగు ఉత్తరువును జారీ చేశారు.

ఈ ఆర్డరు ప్రకారం విజయవాడ మునిసిపల్ పరిధుల్లో ఎవరైనా బహిరంగ సభగాని, వూరేగింపుగాని ఏర్పాటు చేసుకోదలుచుకుంటే వారు ముందుగా విజయవాడ డిప్యూటి పోలీసు సూపరింటెండెంటుగారికి దరఖాస్తు పెట్టి లైసెన్సు తీసుకోవాల్సి వుంటుంది. ఈ ఆర్డరు ఈ అర్ధరాత్రినుండి ఈ నెల 28వ తేదీ దాకా వుంటుంది.

15, 16 తేదీలలో ఇక డ జరిగిన కమ్యూనిస్టుల కొట్లాటలో ఇద్దరు మరణించి, మరొకరు ఆసుపత్రిలో ప్రమాదకర పరిస్థితిలో చేర్చబడ్డ దరిలో క్రొత్త సంఘటన ఏమీ జరక పోయినా ఏ నిమిషాన ఏమి జరుగుతుందో అనే భయాందోళనలతో వాతావరణం ఉద్రిక్తంగా వుంది.

కాని ఆసుపత్రిలో వున్న అతివాద కమ్యూనిస్టు శ్రీ గణపతి పరిస్థితిపై తదుపరి పరిణామాలు ఆధారపడి వుంటాయిని భావించబడుతోంది. శ్రీ గణపతి పరిస్థితి ఈ రాత్రి అత్యంత ప్రమాద స్థితిలోకి పరిణమించింది.

శ్రీ గణపతితోపాటు ఆసుపత్రిలోచేర్చబడ్డ మరో అతివాద కమ్యూనిస్టు ఆరోగ్యం ఇప్పుడు కుదుటబడింది. ఆసుపత్రి నుండి ఇప్పుడు ఆయన్ని పంపించివేశారు.

నిన్నటి వరకు జరిగిన 14 అరెస్టులు కాక క్రొత్తగా ఇంతవరకు మరెవ్వరిని అరెస్టు చేయలేదు. మరి కొందరిని అరెస్టు చేయటానికి ఆ వ్యక్తులకొరకు పోలీసు అధికారులు వెతుకుతున్నారు. గస్తీ దళాలను తీవ్రతరం చేశారు.

కాపుసారా త్రాగి ఎనిమిదిమంది మృతి

ఉత్తర కలకత్తాలో దుస్సంఘటన

కలకత్తా, నవంబరు 18:

ఉత్తరకలకత్తాలో కాపుసారా త్రాగిన కారణంగా ఎనిమిది మంది వ్యక్తులు మరణించారు. మరి ఆరుగురు ప్రమాద పరిస్థితిలో ఆసుపత్రిలో వున్నారు.

వీరు విషపూరిత ఒక గృహంలో కాపుసారా త్రాగగా ప్రమాద పరిస్థితిలో ఆసుపత్రిలో చేర్చడం జరిగిందని పోలీసులు చెప్పారు. వీరు విషయోగించిన పాత్రలను రసాయనిక పరీక్షార్థం పంపారు. గృహంలోజరిగిన పరిణామాలు పుకారుగా ఇంతవరకు అరెస్టులేమీ జరగలేదు.

—:o:—

'రాజ్యాంగసమస్య ఏదీలేదు'

బెంగాల్ సంక్షోభంలో బలరాజ్ . ధోకి ప్రకటన

కలకత్తా, నవంబర్ 18 పశ్చిమబెంగాల్‌లో ప్రస్తుతం ఏర్పడిన సంక్షోభంలో రాజ్యాంగ సంబంధమైన సమస్య ఏమీలేదని జనసంఘం అధ్యక్షుడు శ్రీ బలరాజ్ మధోక్ నేడిక్కడ అన్నారు.

"గవర్నరు ప్రభుత్వాన్నిరద్దుచేయవచ్చునా? లేక [illegible] లేదిక శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరే హక్కు గవర్నర్‌కు వున్నదా అన్నది మాత్రమే ప్రశ్న. కనుక లో నిలజడి ధైర్యంఅజయ్‌ముఖర్జీకివున్నదా అన్నదే ప్రశ్న. ఆయనకు మెజారిటీవుంటే దానిని తేల్చుకోడానికి ఎంతకు వెనుకాడరని అని శ్రీ ధోకి అన్నారు.

ప్రస్తుత పరిస్థితి పూర్తిగా నైతిక సమస్యతో ముడిపడి వున్నదని ఆయన చెప్పారు.

పశ్చిమాసియాపై బ్రిటిష్ పథకం

రబ్బల వ్యతిరేకత

కైరో, నవంబరు 18—మధ్యప్రాచ్యంలో శాంతిసాధనకు ప్రస్తుతం భద్రతా మండలి ముందు వున్న బ్రిటిష్ పథకాన్ని యథాతథంగా అరబ్ రిపబ్లిక్, ఇతర అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వాలు ఆమోదించజాలవని అధికార వర్గాలవారు నేడిక్కడ తెలిపారు.

ఈ రోజు బ్రిటిష్ పథకంపై కొన్ని వివరాలను అరబ్ రిపబ్లిక్ కలిగిస్తున్నట్టు తెలుస్తున్నది.

కెనడా దౌత్య కార్యాలయంలో బ్రిటిష్ వ్యవహారాల విభాగం అధిపతి రాబర్ట్ టెన్ నిన్న రాత్రి బ్రిటిష్ పథకం కాపీని అరబ్ రిపబ్లిక్ తాత్కాలిక విదేశాంగ మంత్రి మహమద్ ఫిక్రీకి అందజేశారు.

ఇజ్రేల్ సేనలు ఇటీవల ఆక్రమించుకున్న ప్రాంతాలనుంచి ఉపసంహరించుకోవాలని బ్రిటిష్ పథకం కోరుతున్నప్పటికీ, ఈ ఉపసంహరణ గుర్తింపబడిన సరిహద్దుల నిర్ణయం అనంతరం జరుగుతుందా లేకముందా అన్న విషయం స్పష్టంగా లేదు.

సరిహద్దులపై చర్చకు ఉద్దేశించిన ఎలాంటి ప్రతిపాదనకైనా అరబ్‌లు ఆమోదించరని అధికార వర్గాలవారు చెప్పారు.

మంత్రి శ్రీ వి. బి. రాజు

హైదరాబాద్, నవంబరు 18 : రాష్ట్ర రెవిన్యూ, పౌరసరఫరాలశాఖ మంత్రి శ్రీ వి. బి. రాజు (కరీంనగరం, విశాఖపట్నం జిల్లాలలో డిసెంబరు 27 నుంచి 30 వ తేదీవరకు పర్యటించి, దుస్థితి పరిస్థితులను సమీక్షిస్తారు.

గుంటూరులో శ్రీ బ్రహ్మానందరెడ్డి స్టేడియంకు, ఆంధ్ర, మద్రాసు రంజీట్రోఫీ క్రికెట్ పోటీకి 18వ తేదీన ప్రారంభోత్సవం జరిగినప్పటి చిత్రం. ఇందులో మంత్రి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణ ప్రభృతులను చూడవచ్చు.

ప్రధాని ఇందిరాగాంధి

నేడే 50వ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, నవంబర్ 18 : ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి నేడు 49 సంవత్సరాలు వెళ్ళి 50వ ఏడు వస్తుంది.

ఈ సందర్భంలో ప్రపంచంలోని పలు ప్రాంతాలనుంచి అభినందన సందేశాలు వస్తున్నాయి.

యుగోస్లావియా అధ్యక్షుడు టిటో ఒక సందేశాన్ని పంపిస్తూ, వ్యక్తిగత సుఖసంతోషాలు లభించాలని, స్నేహపాత్రులయిన భారత ప్రజల సంక్షేమ సాధనకృషిలో విజయం సాధించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

—:o:—

జె. బి. ముత్యాలరావు

న్యూఢిల్లీ,నవంబర్ 18 : సాంఘిక సంక్షేమ శాఖ ఉపమంత్రి శ్రీ జె. బి. ముత్యాలరావు పెట్రోలియం, రసాయనాలశాఖ ఉపమంత్రిగా కూడా వ్యవహరిస్తారని మంత్రివర్గ సచివాలయం ప్రకటించింది.

నిర్మాణాత్మక కృషి

విద్యార్థులకు ప్రధానిఉద్బోధ

రూరీ , నవంబరు 18— విద్యార్థులు ఉదాసీనతను విడనాడి దేశ అభివృద్ధికి నిర్మాణాత్మకమైన కృషిచేయాలని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక డ ఉద్బోధించారు.

రూరీ విశ్వవిద్యాలయంలో శ్రీమతి గాంధి స్నాతకోపన్యాసమిస్తూ ప్రదర్శనలు ఏ విధంగానూ ప్రభుత్వాన్ని ప్రభావితం చేయజాలవన్నారు.

శ్రీమతి గాంధి ప్రసంగించడానికి లేచినప్పుడు దాదాపు 400 మంది విద్యార్థులు "మాకు ప్రసంగాలు వద్దు ఉద్యోగాలు కావాలి. అని నినాదాలుచేస్తూ అక్కడనుంచి నిష్క్రమించారు.

ఢిల్లీలో పెద్ద అగ్ని ప్రమాదం

న్యూఢిల్లీ, నవంబరు 18—సాత ఢిల్లీలోని చాందినీ చౌక్‌లో క్లాత్ మార్కెట్‌లో నేడు పెద్ద అగ్ని ప్రమాదం సంభవించింది.

20 అగ్నిమాపక యంత్రాలతో అగ్ని మాపకదళం సిబ్బంది అబుడు గంటలపేపు పనిచేసి మంటలను ఆర్పగలిగారు.

దాదాపు 70 వస్త్రాల దుకాణాలు తగులబడి పోయాయి. ప్రాణ నష్టమేమీ జరుగలేదు. ఇద్దరికి మాత్రం స్వల్పంగా గాయాలు తగిలాయి.

దేశరక్షణకు ప్రాంతీయ సేన సర్వసన్నద్ధంగా ఉండాలి

—కుమారమంగళం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 18 : అప్రమత్తంగా ఉండవలసిందనీ, దేశరక్షణకు సంప్రదాయాలోనే ఎలాంటి పరిస్థితిని అయినా ఎదుర్కొనేందుకు, ప్రాదేశిక సమగ్రతను కాపాడడానికి మామూలు సైన్యాలకు సహాయంగా ఉండేందుకు సిద్ధంగా ఉండవలసిందని ప్రాంతీయ సేన అధికారులకు, ఇతర ఉద్యోగులకు పదాతిదళ ప్రధానసేనాని జనరల్ పి. కుమారమంగళం సంబోధించారు.

వార్షికోత్సవ ఎర్రకోటవద్ద ప్రాంతీయ సేన దినోత్సవ సందర్భంగా జరిగిన కవాతును ఉద్దేశించి శ్రీ కుమారమంగళం మాట్లాడుతూ దేశరక్షణ బలాలలో ప్రాంతీయసేన ఒక ప్రముఖ విభాగమన్నారు. దేశరక్షణలో మామూలు సైన్యంతో కలిసి పనిచేయడమే ప్రాంతీయసేన కర్తవ్యం అన్నారు.

ప్రాంతీయ సేనలో నిరసినా చేరవలసిందిగా యువకులకు, యువతులకు ఆయన విజ్ఞప్తి చేస్తూ, యుద్ధసమయంలో ప్రాంతీయసేన పని బాధ్యతాయుతమైనదనీ, ప్రధానమైనదనీ అన్నారు. ప్రాంతీయసేన తమ విగులను గతంలో పూర్తిగా నిర్వహించినదనీ, అదేవిధంగా భవిష్యత్తులో కన విధులను బాగా నేన్న జయప్రదంగా నిర్వహించగలదనే ఆశిస్తున్నామని అన్నారు.

తపాలాదళ, పదాతిదళాలలోను, రైల్వేల లోను ప్రాంతీయసేన విభాగాలు ఉన్నాయంటూ మరికొన్ని కొత్త యూనిట్లకు రిక్రూట్‌మెంట్ జరుగుతున్నదికాని తగినంతగా యువతీయువకులు ముందుకు రావడం లేదని ఆయన చెప్పారు.

ఎలాంటి అవాంతరాన్నయినా ఎదుర్కొనడానికి దేశం సిద్ధంగా ఉండాలనీ, మన దేశానికి ముప్పు ఎప్పుడు వాటిల్లినా యుద్ధానికి మనం సిద్ధంగా ఉండాలనీ, అవసరమైతే యుద్ధంలోకి ప్రాంతీయసేనను కూడా వినియోగించవలసి వస్తుందనీ అన్నారు.

ప్రాంతీయసేనలోని సైనికులు చాలామంది తమ యూనిట్లకు దూరంగా నివసిస్తున్నారనీ అవసర సమయంలో వీరంతా తమ కేంద్ర కార్యాలయానికి రిపోర్టు చేయవలసి వున్నదనీ అన్నారు. ఈ సమావేశం త్వరితగతిని అందేందుకు సైనిక కేంద్ర కార్యాలయాలలో తగు ఏర్పాట్లు చేస్తున్నారనీ, అంటే ఈ ఏర్పాట్లలో కొన్ని చిక్కులుండవచ్చునని, ఏమైనా ప్రాంతీయసేనలోని అధికారులు, జవానులు సర్వసన్నద్ధంగా ఉండాలనీ అన్నారు.

మహారు 700 మంది అధికారులు, జవానులు కవాతు ప్రదర్శన జరిపారు.

ఆశియా మహిళల హాకీ పోటీ

న్యూఢిల్లీ, నవంబరు 18 : ఆసియా మహిళల హాకీ చాంపియన్ షిప్ పోటీలు ప్రప్రథమంగా 1968 జనవరి 6 నుంచి 14వ తేదీ వరకు ఢిల్లీలో జరుగుతాయి.

ఈ పోటీలో సింగపూర్ మినహా యింతవరకు భారత్, జపాన్, సింహళం, మలేసియా, సింగపూర్, ప్రత్యేక ఆహ్వానంపై ఉగాండా పాల్గొంటాయి.

నవంబరు 26వ తేదీన పోటీ "డ్రా"ను ప్రకటిస్తారు.

సహకారసంఘాల ఋణాలపై వడ్డీరేటు తగ్గించే యోచన

ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 18

సహకార సంఘాలుకనుక సక్రమంగా నిర్వహించబడితే సహకార సంఘాల ఋణాలపై వడీరేటు తగ్గించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుందని ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడి రైతుమహాసభలో తెలిపారు.

వ్యవసాయం—పారిశ్రామిక సహకార సంఘాలుకనుక నిర్వహిస్తే, విదేశాలనుంచి వ్యవసాయిక యంత్రాలు దిగుమతికి పరిపరి దిగుమతి లైసెన్సులు వాటికి ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయదుతుందని శ్రీ మొరార్జీదేశాయ్, ఆహార మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ కూడా రైతులకు హామీ ఇచ్చారు.

ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయిక యంత్రాలు వ్యక్తిగతంగా దిగుమతులు చేసికొనేవారు అధిక ధరలు వసూలు చేస్తున్నారని కొందరు ప్రతినిధులు ఆరోపించారు.

శ్రీ జగ్జీవన్‌రామ్ మాట్లాడుతూ ప్రభుత్వం తన భూమిలో గుత్తకు చేసే వ్యవసాయిక యంత్రాలన్నీ వ్యవసాయ—పారిశ్రామికసంఘాలద్వారా మాత్రమే పంపిణీ చేయాలని నిశ్చయించిందని ప్రకటించారు.

అఖిల భారత అధికోత్పత్తి మహాసభలో భాగంగా అఖిల భారత విత్తనాల ఉత్పత్తిదారుల మహాసభను శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రారంభోత్సవం చేస్తూ, విత్తనాల ఉత్పత్తిదారులు మంచి నాణ్యమైన విత్తనాలు మాత్రమే ప్రకటనలకు విక్రయించాలని కోరారు. అలాగానిచో రైతులు చేపట్టే అధిక దిగుబడి కార్యక్రమం దెబ్బతింటుం దన్నారు. విత్తనాల ఉత్పత్తిదారులు తమ వ్యాపారంలో కొత్త క్రమశిక్షణను పాటించాలని, విత్తనాల వ్యాపారస్తులు అక్రమచర్యలకు దిగితే, వారిని అదుపులో పెట్టేందుకు అవసరమైతే ప్రభుత్వం న్యాయశాస్త్రరీత్యా చర్యలు తీసుకోగలదని ఆయన హెచ్చరించారు.

జోర్డాన్ స్థావరాలపై ఇజ్రేల్ కాల్పులు

అమ్మాన్ నవంబర్ 18 నేడు స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకు జోర్డాన్ స్థావరాలపై ఇజ్రేలీదళాలు మరణాయుధాలతో కాల్పులు జరిపినట్టు జోర్డాన్ సైనిక ప్రతినిధి ఒకరు నేడు ప్రకటించారు. జోర్డాన్ దిగుమతులు జరుపుతున్న ప్రిన్స్ మహమ్మద్ వంతెనకు ఉత్తరంగా అయిదుమైళ్ళదూరంలో జరిగిన ఈ దాడి జరిగిందని, జోర్డాన్ దళాలు ఎదురుకాల్పులు జరిపినవని, ఎంతమంది మరణించినది ఇంకా తెలియలేదని ఆయనచెప్పారు.

అమెరికా అధ్యక్ష పదవి

జార్జి రోమ్నీ పోటి

డిట్రాయిట్, మిచిగన్, నవంబర్ 18: 1968 లో అధ్యక్ష పదవికి జరిగే ఎన్నికలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వాన్ని తానుకోరగలనని మిచిగన్ గవర్నర్ జార్జి రోమ్నీ నేడిక్కడ ప్రకటించారు.

కలకత్తాలో 20 వేల మంది ఊరేగింపు

ఐక్యసంఘటన ప్రభుత్వానికి మద్దతుగా

కలకత్తా, నవంబర్ 18: ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి జరుగుతున్న కుట్రను నిరోధించడంకొరకు నేడు కలకత్తాలో పెద్ద ఊరేగింపులు, ప్రదర్శనలు, బహిరంగసభలు జరిగాయి. నగర ముఖ్యవీధుల నుండి 20 వేల మంది కార్మికులు వూరేగింపు జరిపారు. రాష్ట్రీయ సంగ్రామసమితి వారు దీనిని నడిపారు.

గవర్నర్ ధర్మవీర్, మాజీ ఆహారమంత్రి మనోసేన్ గడ్డిబొమ్మలను రాజభవన్ ఎదుట విద్యార్థులు తగులబెట్టారు.



ఖరీదైనవా? అవును. కాని అత్యుత్తమమైనవి

ప్రాముఖ్యత పొందండి. అత్యుత్తమమైన సిగరెట్లను కాల్చండి

మేక్రొపోలో వారి గోల్డ్ టిప్డ్

బ్రౌన్ పెర్‌ఫ్యూమ్‌డ్ సిగరెట్లు

డి. మేక్రొపోలో & కంపెనీ లిమిటెడ్ బొంబాయి . కలకత్తా . న్యూఢిల్లీ.

పంటలపై పరపతి పథకం

అమలు రాష్ట్రాలకు జాప్యం

న్యూఢిల్లీ, నవంబరు 18: కేంద్రం సిఫారసు చేసిన పంటలపై పరపతి పథకంచాలా రాష్ట్రాలలో యీ సంవత్సరం సరిగా అమలు జరపలేదు.

పరిపాలనాయంత్రాంగంలో జాప్యం అమలులో జాప్యానికి కారణమైంది. అన్ని రాష్ట్రాలలోను సక్రమంగా అమలు జరగడానికి యింకా రెండు మూడు సంవత్సరాలు పట్టవచ్చు.

రాష్ట్రాలలో జరుగుతున్న జాప్యంవల్ల వర్తమాన ఆర్థిక సంవత్సరానికి లేటాయింపుల అయిదు నందల కోట్ల రూపాయలలో చాలా తక్కువ మాత్రమే ఉపయోగించుకోవడం జరుగుతుంది.

గవర్నర్ హక్కులను సుప్రీం కోర్టుకు నివేదించాలి

పంజాబ్ మంత్రి విజ్ఞప్తి

పంజాబ్ ఫిరోజ్‌పూర్, నవంబర్ 18— ముఖ్యమంత్రి శాసనసభలో ఇంకా మాత్రం మెజారిటీ లేదన్న వాదంతో మంత్రి మండలిని రద్దుచేసే అధికారం గవర్నర్‌కు వున్నదా అన్న విషయాన్ని సుప్రీంకోర్టుకు నివేదించాలని పంజాబ్ కార్మిక శాఖామంత్రి శ్రీ కృష్ణలాల్ నేడు రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు.

ఆయ నిష్పక్షపాత వైఖరిని గురించి ప్రజల విశ్వాసాన్ని పెంపొందించాలంటే కేంద్రం యీ సమస్యను సుప్రీం కోర్టుకు నివేదించడం అవసరమని ఆయన అన్నారు.

తుంగభద్ర దిగువ కాల్వ క్రింద ఆయకట్టులో మార్పులు, సవరణలు

తగు సూచనలు చేసేందుకు త్వరలో ఉన్నతాధికార సంఘం : మంత్రి వెల్లడి

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, నవంబరు 16 : తుంగభద్రా లోలెవల్ కాలువక్రింద ఆయకట్టు ప్రాంతంలో లోకల్ రైజ్ చేయబడిన భూములకు పన్నే రాబడి పంటకు వీరు సస్యంయికానకు పర్మిట్లు ఇవ్వడముగురించి పరిశీలన చేయడం జరగదని రాష్ట్ర సహకారశాఖామంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి నేడు ఇచ్చట తెలియచేశారు.

లోకల్ రైజ్ చేయబడిన ఆయకట్టులో సేద్యం చేయడం కష్టం. అది ఆచరణ సాధ్యమైన పని కాదని ఆయన అన్నారు.

ప్రస్తుతం వున్న ఆయకట్టు భూములకు అకిన్ తరణంలోను రాబీతరణంలోను కూడా నీరు సరఫరా అయ్యేట్లు చూచేందుకు వీలుగా ఆ ఆయకట్టులో తగు మార్పులు చేయడానికి సంప్రదించి ప్రభుత్వానికి పరిశీలన పంపుతామని ఆయన తెలియజేశారు.

[illegible] సంవున్న ఆయకట్టులో మార్పులు, సవరణలకు సంబంధించి తగుసూచనలు చేసేందుకు త్వరలోనే ఉన్నతాధికారసంఘం ఒకటి నియమింపబడుతుందని, వారి నివేదిక అందిన అనంతరం ఈ వ్యవహారంలో నికర నిర్ణయం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఉన్నతాధికారసంఘంలో సి.పి.డబ్ల్యు.డి ఇంజనీరు (ఇరిగేషను), వ్యవసాయశాఖ జాయింటు డైరెక్టరు, ఇంకా కొంతమంది సభ్యులుగా వుంటారని కూడా ఆయన చెప్పారు.

తుంగభద్రా లో లెవెల్ కెనాలుక్రింద ఇరిగేషను ప్రారంభం అయినదగ్గరనుంచి ఈ సంవత్సరం ఈ కాల్వలో 710 క్యూసెక్కుల నీరు ప్రవహించిందనీ, ఈ కాలువలో ప్రవహించదగు నీరు 730 క్యూసెక్కులుగా నిర్ణయం అయివున్నదని అందువల్ల, ఈ కాలవ నీళ్ళాటు సరిగాలేదన్న వాదం నిరూపణ కావడం లేదని కూడా ఆయన చెప్పారు.

కొటి రూపాయలు పెట్టుబడితోస్థాపించబడి కొత్త పరిశ్రమలకు లైసెన్సులతో మిత్రత పెట్టనవసరం లేదని, అదేవిధంగా ప్రస్తుతంవున్న పరిశ్రమలు 25 లక్షల రూపాయలు పెట్టుబడితో విస్తరణకు పూనుకుంటున్నప్పుడు, లేక పెట్టుబడి పరిశ్రమలపై పెట్టిన మూలధనంలో 25 శాతంతో సమానమైన మొత్తంలో విస్తరణకు పూనుకున్నప్పుడు కూడా లైసెన్సులు అవసరమని ఆయన సూచించారు.

[illegible] పెద్ద పరిశ్రమిక కుటుంబాల వారి పరిశ్రమలలో వైవిధ్యాన్ని [illegible] కొనడాన్ని పూర్తిగా విసే [illegible] దని, అయితే కొన్ని కొన్ని [illegible] మల వస్త్రాలకు సంబంధంగా [illegible] కొన్ని రకాల పరిశ్రమలలో ముందు [illegible] ప్రవేశించే వీలు లేకుండా చేయడం జరుగునని, అప్పుడు చిన్న చిన్న సంస్థలు, స్వతంత్ర వ్యాపారులు పరిశ్రమల రంగంలో ప్రవేశించే వీలు ఏర్పడుతుందని డా. పాజారి తమ ఈ వివేదికలో పేర్కొన్నారు.

ప్రభుత్వం వారు ప్రస్తుతం ఈ వివేదికను పరిశీలిస్తున్నారు. ఠాకర్ సంఘం వారు కూడా పరిశ్రమల లైసెన్సింగు వ్యవహారాన్ని గురించి పరిశీలిస్తున్నారు. వారి నివేదిక కూడా అందిన అనంతరం ప్రభుత్వం వారు ఈ వివేదికపై తుది నిర్ణయాన్ని తీసుకుంటారు.

అమలాపురం వద్ద బస్సు ప్రమాదం

ఒక విద్యార్థి దుర్మరణం

అమలాపురం, నవంబరు 17 : అమలాపురంనుంచి నిన్న సైకిళ్ళపై వెడుతున్న ఇద్దరు కాలేజి విద్యార్థులపైనా బస్సు పోయి నందున కమలాకర రావు అనే పి.యు.సి. విద్యార్థి వెంటనే మరణించాడు. మరొక విద్యార్థి రాజేంద్రప్రసాదు అనుమత్రలో చేర్పారు.

ఈ సంఘటన ఇక్కడకు మూడు మైళ్ళ దూరంలో గల రాయుగుంటు చెరువు వద్ద జరిగింది.

ఈ సమాచారం అందగానే ఎస్.పి. శ్రీ పాల్ శ్రీ జి.పి. రామేశం ప్రమాదం జరిగిన చోటుకు, ఆ తర్వాత అమలాపురానికి వెళ్ళి చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించారు.

విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ జి. సోమసుందరరావు, కార్యదర్శి శ్రీ పై. మల్లేశ్వరరావు ఇంకా వందలాది విద్యార్థులు ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్ళారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

విద్యార్థి మృతికి సంతాప సూచకంగా నేడు కళాశాల మూసివేశారు. (స్వ.వి.)

చక్రయ్య కాలధర్మం

గుంటూరు, నవంబరు 14 ప్రముఖ వ్యాపారస్తుడు శ్రీ పిన్నాలూరి చక్రయ్య శనివారం 7 వ తేదీన చనిపోయారు. ఈయన వయస్సు 70 సంవత్సరాలు, భార్య, ఒక కుమారుడు, కుమార్తె గలరు. ఆయన [illegible] పిల్లలు పైస్కూలుకు రు. 20,000 స్థానిక నేడు కళాశాల మూసివేశారు. (స్వ.వి.) గీతామందిరంకు 5000 విరాళం ఇచ్చారు.

కావలి సభలో మనూబెహన్ సదోధ

కావలి, నవంబర్ 18 : ప్రముఖ విద్యాశాఖ అధ్యక్షురాలు ఆంధ్రప్రదేశ్ పార్టీకు సంబంధించిన మనూబెహన్ సదోధ కావలి వచ్చారు. [illegible] ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులు సమావేశాలలో పాల్గొన్నారు. [illegible] విద్యాశాఖ నెల్లూరు ఇన్స్పెక్టరు శ్రీ బసవరాజు అధ్యక్షత వహించారు. పైస్కూలు హెడ్మాస్టరు శ్రీ సి. నీలకంఠయ్య ఆతిథులకు స్వాగతం చెప్పారు. మనూబెహన్ తమ ఉపన్యాసంలో గాంధీగారు బాల్యవివాహాలు నిషేధించిన సత్యశీలము, స్త్రీవిద్యాశాసనము, క్రమశిక్షణ, లంచాలు మొదలగు ఉత్తమ గుణములను సాధించాలనీ పిల్లలకు విద్యలకు ఎల్లరూ క్రమశిక్షణతో మెలగి దేశ సౌభాగ్యమునకు తోడ్పడవలెనని ఉద్బోధించారు. అనంతరం హిందీ ఉపన్యాసము కళాశాల హిందీ అధ్యాపకులు శ్రీ పి.వి. రత్నం శెలవిచ్చారు.

రాష్ట్ర వార్తలు

ఎరువులు స్వేచ్ఛగా విక్రయించేఏర్పాటు

పశ్చిమగోదావరి సహకార మార్కెటింగ్ ఫెడరేషన్

ఏలూరు, నవంబరు 14 : పశ్చిమ గోదావరి జిల్లా సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ అధ్యక్షులుగా యిటీవలే నడవీ స్వీకరం చేసిన అల్లూరి బాపిరాజుగారు, రసాయనిక ఎరువులు సహకార సంఘముల ద్వారా విక్రయించడంలోటాటు, ఫెడరేషనువారే, ప్రతి తాలూకా ముఖ్య స్థానంలోనూ తామే ఎరువుల దుకాణాలు నెలకొల్పి, వాటి ద్వారా రైతులకు నేరుగా సరిసమంత ఎరువులు అమ్మకం చేసే ఏర్పాట్లు త్వరలోనే చేస్తున్నట్లు చెప్పారు.

ప్రస్తుతం తమ ఫెడరేషనీ పద్దతిలో ఇరువది లక్షం విలువచేసే ఎరువులు నిల్వ ఉన్నాయని అన్నారు.

ఫెడరేషన్ ఎరువుల దిగుమతి యితర శాఖలలో సర్వసభ్యులకు నెలకొల్పడం మొదలైన పనులు చూసేందుకు త్వరలో ఒక లయసాన్ ఆఫీసర్‌ను నియమించనున్నామని అన్నారు.

(స్వ. వి.)

ముమ్మిడివరం వర్తక సంఘం

ముమ్మిడివరం, నవంబరు 18 : ముమ్మిడివరం వర్తకులు గత నెలలో స్థానిక శ్రీరామాలయమందు సమావేశమై వర్తక సంఘాన్ని ఏర్పాటుచేసుకుని శ్రీ క్షీరివాని కార్యదర్శిగా ఎన్నుకున్నారు :

అధ్యక్షుడు : శ్రీ జగతా శేషగిరిరావు, కార్యదర్శి : శ్రీ భమిడిపాటి సత్యనారాయణ, కోశాధికారి : శ్రీ ముత్యాలస్వామినాయుడు, సభ్యులు : శ్రీ దూడల నారాయణమూర్తి, శ్రీ రుద్రరాజు లంకరాజు, శ్రీ విళ్ల అప్పారావు, శ్రీ సుతావల్లి సత్యనారాయణ, శ్రీ ఇ. ఎం. శర్మ, శ్రీ పసుమర్తి సూర్యనారాయణ, శ్రీ రామాయణం సూర్యనారాయణ, శ్రీ గంధం సత్యనారాయణ, శ్రీ పళ్ళ సూర్యనారాయణ మూర్తి, శ్రీ పసుమర్తి రామారావు, శ్రీ చొక్కా తాతయ్య, శ్రీ పాలి మల్లాజీ శంకరలాల్.

దేవాలయ ధర్మకర్తల అర్హత

పోలమూరు సమావేశసభలో శ్రీ రామలింగరాజు వరణ

ఉణుగు, నవంబరు 18: పోలమూరు గ్రామం రాజకీయానా చైతన్య వంతమైనట్టిదనీ, ఆ గ్రామంలో 31 మంది స్వతంత్ర సమరంలో జెయిళ్లకువెళ్లారనీ సమిష్టి మద్రాసు రాష్ట్రంలోనే ఈ గ్రామం ఆదర్శ పంచాయితీగా గణులికెక్కినదనీ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖమంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు ఇటీవల ఉణుకు తాలూకా పోలమూరు గ్రామ పంచాయితీ పాలకవర్గ సహకార పరపతి సంఘముల వారిచ్చిన సన్మాన పత్రాలకు, సన్మానానికి జవాబు చెబుతూ పేర్కొన్నారు.

